## ఉన్నతమైన విద్యను అందించాలన్న రాజారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి



3లో

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నేడు ఎంపి మిథున్‌రెడ్డి మదనపల్లె పర్యటన



మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త : రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి గురువారం మదనపల్లెలో పర్యటించనున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు పట్టణంలోని జేసిఎం పంక్షన్‌హాలు నందు సమావేశం సాయంత్రం 4గంటలకు సొసైటి కాలనీలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావేశం, సాయంత్రం 6గంటలకు దేశాయ్ పంక్షన్‌హాలు నందు కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లతో సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు నరేష్‌కుమార్‌రెడ్డి హాజరువుతారన్నారు.

# అధైర్యపడవద్దు అన్ని వేళలా అండగా
# మీకు మేమున్నాం.... నారా భువనేశ్వరి



- నిజం గెలవాలి కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలో పర్యటించిన నారా భువనేశ్వరి
- టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టుని జీర్ణించుకోలేక గుండెపోటుతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి
- అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు... అక్కున చేర్చుకున్న తెలుగింటి ఆడపడుచులు
- నేను పౌరుషం కలిగిన ఆడబిడ్డనే
- అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపిద్దాం అంటు పిలుపు



రాయచోటి/ గాలివీడు,మార్చి 20(ప్రభాతవార్త): అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం పట్టణంలోని రాజుల కాలనీలో టిడిపి కార్యకర్త ఎం. రవీంద్రరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున చేరుకొని స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనోవేదనతో రవీంద్రరాజు మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సిన వచ్చిందన్నారు. కక్ష్య సాధింపు చర్యలతోనే అనేక మందిని అక్రమ అరెస్టులకు గురి చేసి మానసిక క్షోభకు గురి చేశారన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను కూడా రాయలసీమ పౌరుషం కలిగిన బిడ్డనని, ఎటువంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని, వైసిపి ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మీ అందరి కృషితో ముందుకు వెళతానని ఆమె స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు ప్రజలకు మేలు చేసే వ్యక్తి గాని కీడు చేసే వ్యక్తి కాదని, జగన్‌మోహన్‌రెడ్డి కక్ష్య సాధింపుతోనే అక్రమ అరెస్టులు చేసినప్పటికీ తప్పు చేసినట్లు నిరూపించలేకపోయారని విమర్శించారు. భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన టిడిపి



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ను జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతి చెందిన గాలివీడు మండలానికి చెందిన రెడ్డెమ్మ, రాయచోటి పట్టణం రాజుల కాలనీకి చెందిన రవీంద్రరాజుల కుటుంబాలను పరామర్శించడానికి బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి వచ్చారు. పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పీలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కిషోర్ కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

### కాపీయింగ్ ను పూర్తిగా అరికట్టాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

లక్కిరెడ్డిపల్లె,మార్చి 20,ప్రభాతవార్త: జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ బాలికలు మరియు బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ శివప్రకాష్ రెడ్డి,చీఫ్ సూపరింటిండెంట్లు,పోలీస్ అధికారులు,విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు

## రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

### - ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలి
### - సి విజిల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి - జిల్లా కలెక్టర్

రాయచోటి, మార్చి 20, ప్రభాత వార్త : ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్సిపి వైలేషన్స్ జరిగినట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మసీదు, చర్చి, దేవాలయాలు ఇతర ప్రార్థనా స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించకూడదన్నారు. సి విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు వార్తా పత్రికలలో వచ్చే అడ్వర్స్ న్యూస్‌పై అధికారులు వెంటనే స్పందించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు ఎంసిసి వై లైసెన్స్ జరగకుండా ఎప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారులు పోలీసు చెక్ పోస్టలను తరచూ విజిట్ చేస్తూ ఉండాలని, ప్రతి చెక్‌పోస్ట్ నందు వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్‌ను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నామినేషన్ జరిగే సమయంలో వీడియో గ్రఫీ, ఫోటో గ్రఫీ తప్పక చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎఎస్‌పి డాక్టర్ రాజ్ కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణరావు, రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఆర్‌డిఓలు రంగస్వామి, హరిప్రసాద్, మోహన్‌రావు, ఆర్‌ఓలు, నోడల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు :టిటిడి ఈవో ధర్మారెడ్డి



2లో

### మహిళ కడుపులోంచి ఆరు కిలోల కణితి తొలగింపు



4లో

## మీరుగాని విజిలేస్తే...మడతెట్టేస్తారు !

### - అందుబాటులో " సి విజిల్ ' యాప్ - ఇలా 100 నిమిషాల్లో ఫిర్యాదును పరిష్కరిస్తారు

రాయచోటి, మార్చి 20, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దిశా నిర్ధేశం చేసే సార్వత్రిక ఎన్నికల (2024)కు నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ( మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్) అమల్లోకి వచ్చేసింది. ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ నేపథ్యంలో అక్రమాలకు, నిబంధనల ఉల్లంఘనలకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాటికి అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేకవ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఇందులోపౌరులనుసైతం భాగస్వాములను చేస్తోంది. సి విజిల్ యాప్ ద్వారా ఈ అవకాశం కల్పించింది .దానిగురించితెలుసుకుని నిబంధనలుఉల్లంఘించేవారిపని పట్టండిలా.

**అసలు ఏంటిది...!**

అసలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అములోకి వచ్చిన నాటి నుంచి ఈ సి విజిల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా అందుబాటులోపొందువరవచ్చు. ఫోటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన 5 నిమిషాలలో ఎన్నికల అధికారులు రంగంలోకిదిగుతారు.దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపైఖచ్చితమైన చర్యలుతీసుకఎంటారు. దీన్ని పౌరులు ఎవరైనావినియోగించవచ్చు. పార్టీలక కు అతీతంగాఎవరు అవినీతికి పాల్పడినా ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

**రిజిస్టర్ చేసుకోండిలా...**

ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం వారి సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ చరవాణి నంబరు ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి. ఓటిపి వస్తుంది. దాన్ని నమోదు చేస్తే సి విజిల్ యాప్ సిద్ధమైనట్లే. దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు.

**ఎలాంటివి చేయవచ్చంటే....**





ఎన్నికల ప్రవర్తనా నియమావళికి భిన్నంగా ఉన్న దేనినైనా ఫిర్యాదు చేయవచ్చు. డబ్బు పంపకాలు, ఉచితాలు, బహుమతుల అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం. ఇలాంటి ఉల్లంఘనలను ఫోటో లేదా వీడియో లేదా ఆడియో రికార్డ్ చేసి అప్లోడ్ చేయండి.

**ఎలా చేయాలంటే....**

మీ యాప్ తెరవగానే తెరపై ఫోటో, వీడియో, ఆడియో అనే మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు ఫోటో ద్వారా ఫిర్యాదు చేయాలనుకొంటే ఫోటో ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. మీ లోకేషన్ నమోదవుతుంది. ఉల్లంఘనకు సంబంధించిన ఫోటోను అప్లోడ్ చేయండి. ఏ రాష్ట్రం, ఏ నియోజకవర్గం

4లో

## ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలి

### - పార్టీ కార్యాలయ ప్రారంభంలో ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, మార్చి 20, ప్రభాతవార్త: రానున్న రెండు నెలల పాటు ప్రతి వైసీపీ కార్యకర్త ఓ సైనికుడిలా పని చేసి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలని శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీ వరదరాజస్వామి గుడి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైసీపీ కార్యాలయాన్ని బుధవారం ఉదయం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండూరఉ అజయ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి చేకూర్చిన లబ్ధిని తెలియజేసి వైసీపీ విజయంలో కీలక పాత్ర చేపట్టాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్ర, డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ, దేవరాజు, స్టేట్ ఎగ్జిక్యూటీవ్ వమెంబర్ హేమనవర్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు ఉప సర్పంచ్ తోట శివసాయి, అంబటి మురళీ, మోచర్ల నరసింహ, నవీన్, హజరత్, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



### గంజాయి అక్రమ రవాణా

## నలుగురు స్మగ్లర్ల అరెస్టు



మైదుకూరు మార్చి 20, ప్రభాతవార్త : గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై మైదుకూరు పోలీసులు దాడిచేసి నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి టి.వెంకటేసులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి సిద్దార్ధ కౌశల్ ఆదేశాల మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ.పి మస్తాన్ రావు,ఎస్.ఐ.యన్.రాజ రాజేశ్వర్‌రెడ్డి,ఎస్.ఐ.ఘనమద్దులేటి మరియు వారి సిబ్బంది ద్వారా నిఘా ఉంచి 19వ తేది సాయంత్రం 3గంటల30 నిమిషములకు మైదుకూరు టౌన్ మీణా విజయరామరాజు కాలనీ వద్ద ,మదెం సుస్మంత్ (21),గంధం సుబ్బరాయుడు,(35), మేకల సనీల్ (20)సాంబరావు వెంకటయ్య అలియాస్ సుబ్బరాయుడు లను అరెస్టు చేశారు.వారి వద్ద నుండి లక్షా 20వేల విలువ చేసే సుమారు 12కేజీల గంజాయితో పాటు ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు మైదుకూరు డిఎస్పి టి.వెంకటేసులు తెలిపారు.స్మగ్గర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన మైదుకూరు సిఐ.ఎపి.మస్తాన్, ఎస్ఐలు,ఘనమద్దులేటి,రాజ రాజేశ్వర రెడ్డి మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పి సిద్దార్ధ కౌశల్ అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.ఈ సంధర్భంగా ఎవరైనా గంజాయి,నాటుసారా,మట్కా,జూదం వంటి చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా శిక్షించబడుతారని హెచ్చరించారు.ఇటు వంటి కార్యక్రమాలునిర్వహిస్తున్న వారి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఓటుహక్కు అవగాహనా ర్యాలీ

చిన్నమండెం, మార్చి 20(ప్రభాతవార్త):



మండలంలోని కలిబండ, పడమటికోన, చిన్నర్సు పల్లె గ్రామాల్లో బుధవారం స్వీప్ ఆక్టివిటీ ప్రోగ్రాం ద్వారా ఓటర్లకు ఓటుహక్కు అవగాహనా ర్యాలీ, సదస్సు ను తహసీల్దార్ఆనంద్కుమార్,ఎంపీడీఓరామకృష్ణల ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యానికి పునాది ఓటు, ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకుందాం, ఓటు వినియోగం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

## :టిటిడి ఈవో ధర్మారెడ్డి

ఒంటిమిట్టమార్చి20ప్రభాతవార్త

:ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, ఏప్రిల్ 17న శ్రీరామ నవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలనిటిటిడిఈవోఎవిధర్మారెడ్డి ఆదికార ులను ఆదేశించారు. బ్రహ్మోత్సవా ల ఏరాట్ల పై బుధవారంతిరుపతిలోని టిటిడి పరిపాలన భవన ంలో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ ఏప్రిల్22న జరుగనున్న సీతారాముల కల్యాణం ఏర్పాట్లును వేగవంతం చేయాలని ఆదికారులను ఆదేశించారు. కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పటు చేయాలన్నారు. అన్ని విభాగాలు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకుని కల్యాణం రోజున భక్తులకు అందాల్సి న సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండవేడిమను ఒచిఉప శమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్పెయింట్ వేయాలనిఆవసరమైన చోట్ల



చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ ఆదికారులను ఆదేశించారు. ఊరేగింపు నిర్వహించే వాహనాలు రధానికి సంబందించిన పటిష్టతను పరిశీలించి ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు సీతారాముల తలంబ్రాల ప్యాకింగ్ కు300మంది ,కల్యాణం రోజున భక్తులకు అన్నప్రసాదాలు, తలంబ్రాల పంఫిణికిదాదాపు 2వేలమందిశ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలన్నరు. ఆత్యవసర వైద్య పరిస్దితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్స్లనుసిద్దంగా ఉంచుకోవాలని , ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి తగినన్ని ఒఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆదికారులును ఆదేశించారు. సాంస్కృతిక సంగీత కార్యక్రమాలకు సంబందించిన ప్రణళిక త్వరితగతిన సిద్దం చేయాలన్నరు. కల్యాణం రోజున భక్తుల రవాణా వసతి, పార్కి ంగ్ కల్పించేందుకు ఆర్టిసి ఆదికారులతో సమన్వయం చేసుకోవాలనితెలిపారు. అన్ని విభాగాల ఆదికారులు పూర్తి సన్నద్దంగా ఉండి వైఎస్ఆర్జిల్లా లోని ఆయా విభాగాల ఆదికారులతె సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్కో నరసింహాకిషోర్, ఎస్వీబీసి సిఈవోషణ్ముఖకుమార్, సిఈనాగేశ్వరావు ,ఎస్ఈ లుజగదీశ్వర్రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్టేట్ఆదికారి గుణభూషన్రెడ్డి, డిప్యూటీ ఈవో లు నటేష్బాబు, ప్రశాంతి అన్ని విభాగా ల ఆదికారులు పాల్గోన్నారు.

# ప్రచార రథాన్ని ప్రారంభించిన నిస్సార్అహ్మద్



మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :వైకాపా ప్రచార ద్విచక్రవాహనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్అహ్మద్ ప్రారంభించారు. బుధ వారం సొసైటి కాలనీలోని వైకాపా పార్టీ కార్యాల యంలో ఆయన వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహ నాల ద్వారా వైకాపా అభిమాని నియోజకవర్గం అంతా పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్.జగన మోహన్రెడ్డి చేపడుతున్న అభివృద్ది సంక్షేమ పథకాలను మైక్ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజ సంపద ఛైరెపర్సన్ షమీం అస్లాం, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, భాను, ఆర్వి.వివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని దళిత వాడలు

## : జెబిపి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి దుగ్గనపల్లె సురేంద్రా రెడ్డి

**వీరబల్లి, మార్చి20, ప్రభాత వార్త** :రాజంపేట నియోజకవర్గంలోని అన్ని దళిత, గిరిజన కాలనీలు అభివృద్దికి నోచుకోలేదని జైబీమ్ రావు భారత్ పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విఆర్డియస్ దుగ్గనపల్లె సురేంద్రా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వీరబల్లి మండలంలోని గంగాపురం దళితవాడలోని దళితులను కలసి కోటు గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి ఆదరించాలన్నారు. దళితులు, గిరిజనలు ఆత్మగౌరవంతో అందరినీ సమానంగా బతికే రోజులు రావాలన్నారు.

# వీరబల్లిలో బ్యాంక్ ఆప్ బరోడా ఏర్పాటు

**వీరబల్లి, మార్చి20, ప్రభాత వార్త** :వీరబల్లి మండల కేంద్రంలో బుధవారం జాతీయ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆప్ బరోడా ను ఏర్పాటు చేశారు. ఈ బ్యాంక్ను హైదరాబాదు నేషనల్ డివిజనల్ జనరల్ మేనేజర్ (ఎన్డిజియం)-1 గోవింద ప్రసాద్ వర్మ, మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మరియు రీజనల్ హెడ్ తిరుపతి అయిన పోలు అమర్ నాధ రెడ్డిలు కలసి ప్రారంభించారుఈకార్యక్రమంమలోమండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధరెడ్డి, స్థానిక నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, ధర్మారెడ్డి కుళాయి రెడ్డి, జెడ్పీటీసీ శివరాం, ఎంపిటీసీ పురుశోత్తం రెడ్డి, బ్యాంక్ మేనేజర్ నాగవర్ధన్ రెడ్డి, రైతులు, ప్రజలు, బ్యాంక్ సిబ్బంది, పాల్గొన్నారు

# ఒంటిమిట్టలోఓటుహక్కుపై ర్యాలీ బస్టాండ్కే పరిమితమా,,

ఒంటిమిట్టమార్చి20ప్రభాతవార్త:



బుధవారం మండల ఆదికారులు ఓటుహక్కు అవ గాహన సదస్సు స ందర్బంగా ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్వేశ్యం ప్రజలకు ఓటుహక్కుపై ఆవగాహన కల్పించడం. ఆదికారులు గ్రామంలోర్యాలీనిర్వహించకుండాబస్టాండ్నుంచి ఆల యం వెనుకవైపునుంచి వెనుదిరిగారు. ఎన్నికల సంఘం ప్రజలకు ఓటు హక్కుపై ఆవగాహన కల్పించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. కానీ ఆదికారులు ప్రజలు ఉన్న గ్రామంలో ర్యాలీ నిర్వహించకుండా వెనుదిరిగారు .ర్యాలీ గ్రామంలో నిర్వహించి వుంటే ప్రజలకు ఆందరికి ఓటు హక్కుపై ఆవగాహన కలిగేదని ప్రజలు అంటున్నారు.

# ఉమ్మడి టిడిపి అభ్యర్థిని గెలిపించుకొందాం

## జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త** :నియోజకవర్గంలో బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న షాజహాన్బాషాను గెలిపించుకొందామంటూ జనసేన నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు తెలిపారు. బుధవారం జనసేన పార్టీ కార్యాల యానికి విచ్చేసిన అభ్యర్థి షాజహాన్భాషాకు జనసేన నాయకులు స్వాగతం పలికి పుష్పగుచ్చం, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, జనసేన రాష్ట్ర కమిటీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, దారం హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు జగదీష్, మల్లిక, రూప, రేఖ, మంజుల, సరజమ్మ, చంద్రశేఖర్, జెసిబి ఈశ్వర్నాయుడు, మధు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు మనదే ఉమ్మడి ప్రభుత్వం తధ్యం

## - రామసముద్రంలో టిడిపి ప్రచారం ప్రారంభం

## - నియోజకవర్గ టిడిపి అభ్యర్థి షాజహాన్బాషా

రామసముద్రం, మార్చి 20 ప్రభాతవార్త:



మదనపల్లె నియోజకవర్గ రామసముద్రం మండలంలో టిడిపి ప్రచారాన్ని బుధవారం ప్రారంభించింది. జనసేన, బిజెపి, టిడిపి పార్టీ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్బాషా మొదటగా కర్నాటక రాష్టంలోని కురుడుమలై వినాయక స్వామి దేవస్థానంలో పూజలు చేసి అనంతరం కురిజల పంచాయితీలో బర్నేపల్లిలో ప్రచారాన్ని ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు విజయకుమార్గౌడు ఆధ్వర్యంలో చెంబకూరు వద్ద స్వాగతం పలికి సన్నాహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాటకొండ మధుబాబు, నాదేళ్ళ విద్యాసాగర్, విజయమ్మ, అన్వర్బాషా, క్రిష్ణంరాజు, విజయస్వామి, సుధాకర్రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డప్ప, చలపతినాయుడు, ఇంజన్ వెంకటరమణ, తిప్పన్న, శివశంకర్, భారీగా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపిని వీడి టిడిపిలో చేరిన మాజీ ఎంపిపి,

మైదుకూరు మార్చి 20, ప్రభాతవార్త :



మైదుకూరు మాజీ మండల అధ్యక్షులు కొప్పర్తి మధుసూదన్రెడ్డి మైదుకూరుటిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో కండువ కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధాకర్యాదవ్ మాట్లాడుతూ మధుసూదన్రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ పొట్లదుర్తి వెంకటేశ్వర్లు, పొలిమేర శివశంకర్రెడ్డి, రాజగోపాల్ రెడ్డి మరో 40కుటుంబాలు మాపార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాపార్టీలో ఉన్న ప్రతికార్యకర్త 2024లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. నేను రాజకీయంలోకి రావడానికి కారణం ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే తప్ప ఇంకొకటి కాదన్నారు. శెట్టివారిపల్లెకు రాజకీయంగా ఒక ప్రత్యేకత ఉందని గ్రామ ప్రజలు సైతం ఏక పక్షంగా ఒక పార్టీకి అండగా నిలవడం దశాబ్దాలుగా చూస్తున్నామన్నారు., ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ బియన్.శ్రీనివాసులు, మాజీ ప్రసిడెంటు బియన్.శ్రీనివాసులు, చాపాడు మాజీ ఎంపిపి ద్వార్సల గురివిరెడ్డి, యాపర్ల వెంకట సుబ్బారెడ్డి, కటారి వీరన్న, రామచంద్రనాయుడు, బిపి. సుధాకర్, లక్ష్మీ నారాయణ, ప్రొద్దుటూరు మునెయ్య, కొండారెడ్డి, నరసింహులు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# మదనపల్లె ఆర్టీసి డిపోలో లక్కీడ్రిప్లు

మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :



మదనపల్లె వన్డిపో ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో తంబళ్ళపల్లె పాయింట్నందు బుధవారం లక్కిడ్రిప్లు తీశారు. డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో లక్కిడ్రాలు తీయడం జరిగింది. మొదటి బహుమతి చిన్నపాపమ్మ, ద్వితీయ బహుమతి అమరనాథ్రెడ్డి, మూడవ బహుమతి శ్రీదేవిలకు వచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ మాసానికి సంబంధించి మదనపల్లె, బి.కొత్తకోట మార్గంలో ఏప్రిల్ 25న లక్కి డ్రిప్ ఉంటుందని తెలిపారు. ప్రయాణీకులు టికెట్టు వెనుక పేరు, సెల్పోన్ నెంబర్ రాసి బస్సులోని డిబ్బాక్స్లో వేయాలని కోరారు.

# అనుమానాస్పద స్థితిలో క్వారీ కార్మికుడు మృతి



**మదనపల్లెక్రైం, మార్చి 20 ప్రభాతవార్త** : మదనపల్లె మండలం బండకిందపల్లె వద్ద ఉండే క్వారీలో మంగళవారం రాత్రి కార్మికడు అను మానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాలిలావున్నాయి. రాజస్థాన్ రాష్టం, నాగూర్ జిల్లా, జగదీష్పురంకు చెందిన నారాయణరామ్ కుమారుడు హుకురాం(48) క్వారీలో సుమారు 20ఏళ్ళుగా కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఇతను అనారోగ్యం గురికావడంతో తోటి కార్మికులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తలపై గాయాలు ఉండడంతో తోటి కార్మికులు ఆయన మృతిపట్ల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు. మృతదేహంను శవపరీక్షలు నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం



**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త**:ఎమ్మెల్యే నవాజ్బాషా కుమారుడు ఫాజిల్ అక్బారి జన్మదినం సందర్భంగా బుధవారం వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్కట్చేసి వృద్దులకు, పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్మోహన్రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే తనయుడు తమ పాఠశాలలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, సాద్, ఉమర్, రాక్విస్, సల్మాన్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# 37వ డివిజన్లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



**కడప వైద్యవిభాగం, మార్చి 20, ప్రభాతవార్త**: కడప నగరంలోని 37వ డివిజన్ సాయిపేటలోని ఏ వన్ నగర్లో కడప నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకుగ్యారెంటీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. అలాగే డివిజన్లోని పలువురు తెదేపాలో చేరడంతో వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పాలెం పల్లె సుబ్బారెడ్డి, 37వ డివిజన్ ఇన్ఛార్జి యువరాజు, 50వ డివిజన్ ఇన్ఛార్జి చంద్రబాబు, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు అలియాస్ నభీకోట శ్రీనివాసులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప పార్లమెంటు

## టీడీపీ అభ్యర్థిత్వాన్ని ముస్లిం మైనార్టిలకు ఇవ్వాలి

వేంపల్లె, మార్చి 20, ప్రభాతవార్త : కడప పార్లమెంటు అభ్యర్థిగా ముస్లిం మైనార్టిలకు అవకాశం ఇవ్వాలని, ఒకవేళ మైనార్టికి ఇవ్వాల్సి వస్తే వేంపల్లె మండలానికి చెందిన మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు షేక్ షబ్బీర్కు ఇవ్వాలని వేంపల్లె నాయకులు కోరారు. బుధవారం వేంపల్లెలో యూనిట్ ఇన్ఛార్జి పోతిరెడ్డి శివ, జబీబుల్లా, వేంపల్లె మండల తొగలవీర క్షత్రియ సంఘం కార్యదర్శి మలకా శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ పుట్టింది మొదలు ఇప్పటి వరకు పార్టీ కోసం షబ్బీర్ ఎంతో కష్టపడ్డారని తెలిపారు. కడప జిల్లాలో ఎన్టీఆర్ విగ్రహం ఎక్కడా లేదని, సీఎం ప్రాతినిథ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారన్నారు. పేద మైనార్టిలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించే గుణం ఉన్న షబ్బీర్కు టీడీపీ తరపున ఎంపీ పదవి ఇవ్వాలని వారు కోరారు. ఈ మేరకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు

# సూర్యప్రభపై శ్రీవేంకటేశ్వరస్వామి

**రామసముద్రం, మార్చి 20 ప్రభాతవార్త** : మండలంలోని చెంబకూరు మేజర్ పంచాయితీలోని గట్టు వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి ఊరేగింపు వేడుకగా జరిగింది. ఈ వేడుకలను చెంబకూరు బలిజ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కార్యనిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తాదులు పాల్గొన్నార.

# మండలంలో పర్యటించిన డిఎస్పి

**నిమ్మనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త** :మండల కేంద్రమైన నిమ్మనపల్లె మదనపల్లె డిఎస్పి ప్రసాద్రెడ్డి బుధవారం ఆకస్మికంగా నిమ్మనపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఎస్ఐ లోకేశ్వర్రెడ్డితో, సిఐ సద్గురులతో కలసి కేంద్రబలగాలతో నిమ్మనపల్లె పురవీదులతో పాటు అగ్రహారం, వెంగంవారిపల్లె పంచాయతీల్లో పర్యటించి పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని పోలీసులకు తెలిపారు.

# నీటి ఎద్దడి పట్టని పాలకపక్షం, ప్రతిపక్షం



కడప వైద్యవిభాగం, మార్చి 20, ప్రభాతవార్త: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్లు మాట్లాడుతూ జిల్లాలోను కడప నగరంలోనూ తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడింది. పాలక వర్గానికి ఎన్నికల కక్కుర్తి పట్టిందే కానీ మంచినీటి సమస్యపై ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందన్నారు. నీటి ఎద్దడికి ప్రధాన కారణం వైఎస్ఆర్సీపీ, టీడీపీ ప్రభుత్వ పాలనలో ఇసుక దోపిడీకి కారణం, భూగర్బ జలాలు అడుగంటిపోయాయన్నారు. ఈ ఎండా కాలం కడపకు మంచినీటి కొరత తీరదని సరఫరా చేయాల్సి న మైలవరం, గండికోట జలాశయాలలో కావాల్సినంత నీరు లేదన్నారు. ఇలాంటి తీవ్ర మంచినీటి ఎద్దడికి పాలకవర్గం, అధికారుల ముందస్తు చర్యలు లేకపోవడమే కారణం. ఎన్నికల కోడ్ వచ్చినందున ఇకనైనా అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని అవినీతికి తావివ్వకుండా మంచినీటి ఎద్దడిని నివారించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్, నాసిర్ ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్ఖాన్ మరియు సూర్యుడు పాల్గొన్నారు.

# సీఏఏను చేసే వరకు పోరాడుదాం

కడప ఎడ్యుకేషన్, మార్చి 20, ప్రభాతవార్త:



పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) నిబంధనల నోటిఫికేషన్ను ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పార్టీ జిల్లా కార్యదర్శి అప్పయ్యపల్లి గంగులయ్య తెలిపారు. పౌరసత్వాన్ని మతపరమైన గుర్తింపుతో ముడిపెట్టడం ద్వారా రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరసత్వం యొక్క లౌకిక సూత్రాన్ని సీఏఏ ఉల్లంఘిస్తోందని, చట్టం కింద నోటిఫై చేసిన నియమాలు, పొరుగు దేశాల నుంచి వచ్చే ముస్లింల పట్ల కూడా ఈ వివక్షపూరిత విధానాన్ని అమలు చేసేలా ఉన్నాయని ఆయన వాపోయారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఓబయ్య, శ్రీను, వినోద్ పాల్గొన్నారు.

# రవీంద్రరాజు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి

రాజంపేట అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:



టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ తట్టుకోలేక గుండె పోటుకు గురై మరణించిన రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం గుర్రప్ప గారిపల్లె పంచాయతీకిచెందినఎం.రవీంద్రరాజు నారా భువనేశ్వరి పరామర్శించారు. రవీంద్ర రాజు నివాసానికి వెల్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢసానుభూతి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు అసెంబ్లీ అభ్యర్థి నల్లారి కిషోర్కుమార్ రెడ్డి, రాజంపేటటిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డిని సన్మానించిన వైసీపీ నేత పస్తం అంజి

కడప వైద్యవిభాగం, మార్చి 20, ప్రభాతవార్త:



వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయబోతున్న రవీంద్ర నాథ్రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ గతంలో కడప మేయర్గా రవీంద్రనాథ్రెడ్డి కడప నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారని కొనియాడారు. అలాగే అన్ని విధాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని కీర్తించారు. రవీంద్రనాథ్రెడ్డి మూడో సారి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాసిన్ బాషా, రాముడు, తులసికుమార్, ఆంజనేయులు, మంతయ్య, వెంకటేష్, బాబు పాల్గొన్నారు.

# ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు

రామాపురం, మార్చి 20, ప్రభాతవార్త:



మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే వారిపై చట్ట రీత్యా చర్యలుతీసుకుంటామనిఎండీవోప్రభాకర్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఉపాధి ఫీల్డ్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావలిని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏ పార్టీకైనా సిబ్బంది ప్రచారంలో పాల్గొనవద్దన్నారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఫీల్డ్ సిబ్బందికి తెలిపారు. కూలీల సంఖ్య పెంచాలని నాణ్యమైన పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేంద్రనాథ్రెడ్డి, ఈసీ శ్రీకాంత్రెడ్డి, టీఏలు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై చెర్లోపల్లిలో ఎన్ఎస్ఎస్ ర్యాలీ

రాజంపేట అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:



స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం బుధవారం స్పెషల్ క్యాంప్ సంధర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలోమద్యపానం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ వాటికి దూరంగా ఉండాలని చుట్టుప్రక్కల ఉన్న ప్రజలకు తెలిపారు. ఈ వ్యాధులు అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కొన్ని జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ స్పెషల్ క్యాంప్లో కార్యక్రమ నిర్వహణఅధికారి వై.ప్రదీప్కుమార్, అన్నమాచార్య ఫార్మతి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం, విధ్యార్థి బృందం పాల్గొన్నారు.

# మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం



**తంబళ్లపల్లె, మార్చి 20, ప్రభాతవార్త**: తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ సర్పంచ్ మౌలాలి ఆధ్వర్యంలో బుధవారం ఆయన స్వగృహంలో వైకాపా గెలుపు కోసం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం సర్పంచ్ మౌలాలితో పాటు మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, వాటర్షెడ్ ఛైర్మన్ పెద్దశేఖర్రెడ్డి, సీనియర్ నాయకుడు ఎరుకలరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని వైకాపా అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని సీఎం జగన్మోహన్రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ముక్కా వరలక్ష్మి

చిట్వేలి, మార్చి 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎం.ఎం.గొల్లపల్లి గ్రామ వాసి పొనగాని శివయ్య కుమార్తె లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయుడు ఏబీఎన్ ప్రసాద్ కుమారుడు గురుదత్తలకు శ్రీవీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం జరిగిన వివాహానికి రైల్వేకోడూరు టీడీపీ ఇన్ఛార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తదుపరిస్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ నాయుడు, లారీ సుబ్బరాయుడు, కాకర్ల నాగార్జున, కోటేశ్వర నాయుడు, బొంతల నాగేశ్వర, రోళ్ల మోహన్, బత్తిన వేణుగోపాల్రెడ్డి, రజనీకాంత్రెడ్డి, సింగమలవిశ్వనాథరెడ్డి, మల్లికార్జున యాదవ్, వెంకట రమణారెడ్డి, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెనగలూరు సబ్స్టేషన్ను తనిఖీ చేసిన చీఫ్ ఇంజనీర్

రాజంపేట అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:



పెనగలూరులోని విద్యుత్ సబ్స్టేషన్ను చీఫ్ ఇంజనీర్ గురవయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా గురించి ఆరాతీశారు. సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకుమెరుగైనసేవలు అందించాలని సిబ్బందికి వివరించారు. ఆలస్యం లేకుండా విద్యుత్ బకాయి లు వసూళ్లు చేయాలని ఆదేశించారు. సీఈ వెంట రాజంపేట ఈఈరాజశేఖర్రెడ్డి, పెనగలూరువిద్యుత్అధికారులు పాల్గొన్నారు.

# నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**నిమ్మనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త** : నాటుసారా అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి బుధవారం ఎస్ఐ లోకేష్రెడ్డి తెలిపిన వివరాలిలావున్నాయి. మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామం, పిట్టావాండ్లపల్లెకు చెందిన వెంకటరమణ సుమారు 20లీటర్ల నాటుసారా తీసుకొని గ్రామానికి వస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్ళి నిందితున్ని అదుపులోకి తీసుకొన్నట్లు చెప్పారు. పట్టుబడిన వెంకటరమణ వద్ద నాటుసారా సీజ్ చేసి పోలీస్స్టేషన్కు తరలించి విచారణ జరిపి అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

ముద్దనూరు, మార్చి 20, ప్రభాతవార్త:

ముద్దనూర్ టౌన్ నందు బుధవారం నాడు తెల్లవారుజామున జమ్మలమడుగు మరియు ముద్దనూరు రైల్వే బ్రిడ్జి పైన దార్మియా సిమెంట్ లోడుతో బెంగళూరుకు వెలుతున్న లారీ ముద్దనూరురైల్వే బ్రిడ్జి ఘాట్ను ఎక్కుతుండగా ఒక్కసారిగా జాయింట్ విరగడంతో అదుపుతప్పి వెనుకకు వెళ్లి బ్రిడ్జికున్న ఐరన్ రక్షణ ఫెన్సింగ్ ఆనుకొని లారి నిలవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో డ్రైవరు మరియుక్లీనర్ ఊపిరి పీల్చుకున్నాడు. ఫెన్సింగ్ లేకపోయింలే బ్రిడ్జిపై నుండి లారీ కిందకు పడి పెద్ద ప్రమాదం జరిగేదని డ్రైవర్ పేర్కొన్నారు.

# వీరభద్రుని శాశ్వత హుండీ ఆదాయం 14లక్షలు

**చాపాడు, మార్చి 20, ప్రభాతవార్త**: అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం శాశ్వత హుండి ఆదాయం 14,07,724 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కే.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం దేవస్థానంఆవరణం నందు ఆలయ ఛైర్మెన్ వెంకటసుబ్బారెడ్డి(ఉదయ్) ఆధ్వర్యంలోదేవస్థాన కమిటి సభ్యులు, బ్యాంకు సిబ్బంది, అర్చకులు, హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. గత ఏడాది ఏడు నెలలకు గాను రూ.12,14,340 లుఆదాయం రాగా, ఈ ఏడాది గత ఏడాది కంటే రూ.1,9 3,294లు అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది శ్వేత, రాజు,, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా
# విద్యుత్ తీగలు



ఖాజీపేట, మార్చి 20, ప్రభాతవార్త:
ఖాజీపేట మండల పరిధిలోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ తీగలు సాగిలపబడి భూమికి ఆనుకొని ఉన్నాయి. కరెంట్ వైర్లు చేతికి అందెంత ఎత్తులో ఉండడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. విద్యుత్ స్థంబాలు ఒరిగిపోయి ఉండటమే తీగలు సాగిలపడి ఉండటానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతుండటం వల్ల మనుషులకు, పశువులకు ప్రమాదంసంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. ఖాజీపేట మండల కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్ పక్క వీధిలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. అలాగే రావులపల్లెకు చెందిన రైతు బొర్రా రామచంద్రారెడ్డి పొలాల్లో కూడ విద్యుత్ వైర్లు కింద వేలాడుతున్నాయి. దీని వల్ల ఈ రైతు పంట పెట్టుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాడు. విద్యుత్ తీగలు కింతకు వేలాడుతుండటంతో రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్‌తీగలను సరిచేయాలని గతంలో విద్యుత్ అధికారులను కోరినా పట్టించుకోలేదని స్థానిక ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి అన్నారు. విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉన్నాయని వెంటనే వాటిని సరిచేసి ప్రమాదాలను నివారించాలనిఎంపీటీసీ భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంది.

## ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం
## జయప్రదంచేయండి



పులివెందుల టౌన్, మార్చి 20, ప్రభాతవార్త : పులివెందులలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం నిర్వహించే ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్టి కోరారు. ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా
## నూతన శాఖ ప్రారంభం



జమ్మలమడుగు, మార్చి 20, ప్రభాతవార్త: జమ్మలమడుగులో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖను బుధవారం ఆ బ్యాంక్ హైదరాబాద్ జోన్ ఎన్‌డీజీఎం గోవింద ప్రసాద్ వర్మ, తిరుపతి రీజియన్ ఏజీఎం, రీజనల్ హెడ్ అమరనాథరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ శాఖ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, రాంపుల్లారెడ్డి, తాతిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబవరంలో ఎమ్మెల్యే పర్యటన



జమ్మలమడుగు, మార్చి 20, ప్రభాతవార్త:
జమ్మలమడుగు మండలంలోని అంబవరం పంచాయతీలో ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి బుధవారం సాయంత్రం పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరగాలన్నా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబవరం గోపాల్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన
## డా.మదన్‌మోహన్‌రెడ్డి

రాయచోటి గ్రామీణ, మార్చి 20, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం తహసీల్దార్ ఆఫీస్ సమీపంలో కురుబ ఎంప్లాయిస్ ఎంపవర్‌మెంట్ సొసైటీ (కీస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ మరియు నీటి చలివేంద్రాన్ని అర్చనా విద్యా సంస్థల డైరెక్టర్ డా.పి.మదన్‌మోహన్‌రెడ్డి పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా.కోటకొండ మురళీమోహన్‌లు ప్రారంభించారు. ఈ కార్కయక్రమంలో రాయచోటి ఎమ్మార్వో జయన్న, ప్రముఖ న్యాయవాదులు ఈశ్వరయ్య,ప్రముఖడా.కోటకొండ మురళీమోహన్, బాలికల జూనియర్ కళాశాల లెక్చరర్ వెంకటరమణ, ఏపీఆర్జేసీ గ్యారంపల్లి ప్రిన్సిపల్ చెన్నకేశవులు, మల్లికార్జున, నాగరాజు, ఆర్అండ్‌బీ రఘు, పోలీసు రమణ, ఆర్అండ్‌బీ రఘునాథ్, వశిష్ట స్కూలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా ఆధ్వర్యంలో యువకులు టీడీపీలో చేరిక



ఖాజీపేట, మార్చి 20, ప్రభాతవార్త: ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీలోని యువకులు తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ ఆధ్వర్యంలో టీడీపీలోచేరారు.కాలనీకిచెందినపెద్ద మనుషులస మక్షంలో డి.రాజా, సుధాకర్, శేఖర్, గంగాధర్, విజయ్, బాడి, గణేష్, ఉపేంద్ర తదితరులకు పుట్టాపార్టీకండువాకప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నాగెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషంగా ఉందని, నా గెలుపు కోసం కృషి చేసే వారందరిని తాను ఎప్పుడు మర్చిపోనని, ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులులక్ష్మిరెడ్డి, హరిరెడ్డి, నంద్యాల సుబ్బయ్య, గంగాధర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆదరించండి-పుట్టా

దువ్వూరు, మార్చి 20, ప్రభాతవార్త: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మైదుకూరు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా పోటి చేస్తున్నానని ఒక్కసారి తనను ఆదరించాలని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని గొల్లపల్లె గ్రామంలో రాం గోపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆంజనేయులు వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి గెలిపిస్తే మైదుకూరునియోజకవర్గానికి అవసరమైన రాజోలి రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేసి కేసీ కాలువ కింద రెండు పంటలకు నీరు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, సంజీవరెడ్డి, ఉశేన్‌సాహెబ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవరు కుటుంబానికి ఆర్థికసాయం



పులివెందుల టౌన్, మార్చి 20, ప్రభాతవార్త : వైఎస్ఆర్ సుమో స్టాండు ఆధ్వర్యంలో డ్రైవరు షేక్ దర్బార్ కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ఇటీవల దర్బార్ అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బుధవారం ఆయన సతీమణి మాబుచాన్‌కు రూ.50వేలు నగదును సుమోస్టాండు అధ్యక్షుడు నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డిలు అందించారు. ఈ కార్యక్రమంలో సుమోస్టాండు సభ్యులు ముత్యాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం లేదా?

దువ్వూరు, మార్చి 20, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులో నీటి సమస్య ఏర్పడి 20రోజులు అవుతున్న దీనిని పట్టించుకునే వారే కరువయ్యారని మండల ప్రజలు వాపోతున్నారు. కేవలం అధికారుల సమన్వయ లోపంతోనేనీటి సమస్య ఏర్పడుతుందని, అధికారులు కృషి చేస్తే రెండు రోజులలో పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. అయితే ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దువ్వూరులో ఏర్పడుతున్న నీటి సమస్యకు శాశ్విత పరిష్కారంతీసుకోకుండా కేవలం కంటి తుడుపు చర్యలు మాత్రమే తీసుకుంటున్నారు. గత 4,5 రోజులుగా మండల కేంద్రమైన దువ్వూరులో బిందె నీళ్లు 10రూపాయలతో కొనుగోలు చేసినట్లు కొందరు మహిళలు విలేకరులతోవాపోయ్యారు. గ్రామంలోని పలు వీధుల్లో మినరల్ వాటర్ తిరిగే వారి వద్ద నుంచి ఈ నీటిని కొనుగోలు చేశామని మహిళలు తెలిపారు. తెలుగుగంగ బంగ్లా, ఇందిరమ్మ కాలనీ,కృష్టియన్ క్వాటర్స్‌లలో ఎప్పుడు నీరు వస్తుందోఎప్పుడు రాదో తెలియడం లేదు. గత వారం రోజులుగ ఈ నీటి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుపోయారు. అయితే అధికారులు వస్తున్నారు పోతున్నారే తప్ప దానిపై దృష్టి పెట్టడం లేదు. నీటి సమస్యనుప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోదాం అంటే ఎన్నికల నిబంధనలు అడ్డువస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాలంటే అధికారులు మాత్రమే దృష్టి పెట్టాలి. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకొనిరెండురోజులకు ఒక్కసారి అయిన నీరు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తారని ఆశిద్దాం.

## శిశు సంరక్షణకై నివారణ చర్యలు డాక్టర్ రమేష్‌రెడ్డి



పీలేరు, 20 ప్రభాతవార్తః శిశు సంరక్షణపై పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు ప్రతికూల ప్రభావాలు లేకపోలేదని వారి సంరక్షణకై తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాదికారి రమేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం కావలిపల్లె సచివాలయంలో పాలిచ్చు తల్లులు వారి కుటుంబ సభ్యులకు వడదెబ్బ, శిశుసంరక్షణపై అవగాహన కార్యక్రమం తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ వివరిస్తూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, పాలిచ్చు తల్లి మాత్రం వడదెబ్బకు గురికాకుండా ఉండాలని లేనిచో ఆప్రభావం బిడ్డపై చెడు ప్రభావం పడుతుందని బాగా ద్రవాహారాలు పౌష్టికాహారం తీసుకుని నీడ, చల్లని ప్రదేశం, తల్లిబిడ్డ ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. అధిక ఉష్ణోగ్రతలు నుంచి జాగ్రత్తలు పాటిస్తూ వ్యక్తిగత పరిసరాలు, చేతులు శుభ్రత విధిగా పాటిస్తూ సూచించిన సమయానికి వయస్సు వారిగా వ్యాధి నిరోదక టీకాలు, ఐరన్, విటమిన్ ద్రావణం తప్పక ఇప్పించి పిల్లలకు వ్యాధి నిరోధకతను పెంచే చర్యలు చేపట్టాలని డాక్టర్ రమేష్‌రెడ్డి శిశువు తల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం



పీలేరు, మార్చి 20 ప్రభాతవార్తః అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక పింగానీ ఫ్యాక్టరీ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచిపెట్టి అక్కడి వారికి అవగాహన కల్పించారు. జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ గతంలో పిచ్చుకలు పెంకుటిల్లు తాటాకు ఇళ్లతో పాటు చెట్లుచేమ మన నివాస ప్రాంతాల్లో ఉండేవారన్నారు. పిచ్చుకలు వాటిగూళ్లలో చూరుళ్లలో గూళ్లు కట్టుకుని ఇళ్ల ఆవరణలో పడి ఉండే బియ్యపు గింజలు, పప్పు
గింజలు ఇళ్లల్లో తిరిగే చిన్న చిన్న పురుగులు తినేవని కానీ నేడు మనం అపార్టుమెంట్లు నివాసాలుగా చేసుకుని వాటికి ఉండటానికి నివాసం లేకుండా చేసామన్నారు. పంట పొలాల్లో చల్లే పురుగులు మందులు సెల్ టవర్ల ద్వారా వచ్చే రేడియేషన్ కారణంగా పిచ్చుకలు పెద్ద సంఖ్యలో అంతరించిపోయాయన్నారు. మన వంతు బాధ్యతగా ఇంటి ఆవరణంలో డాబాల పై తిండి గింజలు నీళ్లు ఏర్పాటుచేసి పిచ్చుకల జాతి అంతరించిపోకుండా చూడాలని తెలిపారు.

## సంక్షేమ పథకాల సారథిని మనందరం ఆశీర్వదించాలి

పీలేరు, మార్చి 20 ప్రభాతవార్తః



రాష్ట్ర ముఖ్యమంత్రి , సంక్షేమ పథకాల సారధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మనమందరం మనసారా ఆశీర్వదించాలని పీలేరు, కేవిపల్లె మండలాల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మహల్‌రాజుపల్లె తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివద్ది సంక్షేమపథకాలు గురించి కరపత్రాలను పంపిణీ చేసి గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ది సంక్షేమం కొనసాగాలంటే ఎంపీ మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మూడోసారి గెలిపించి జగన్నను రెండోసారి సీఎం చేయాలని వారు కోరారు. జగనన్న సీఎం అయితే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, సర్పంచి లక్ష్మణరెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, గుర్రం భాను,షోషల్ మీడియా కన్వీనర్ వంశీ కిషన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రమణారెడ్డి, హేమంత్, సుధాకర్,నరేష్ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో పోలీసుల అత్యుత్సాహం

### నారా భువనేశ్వరి పీఏ వాహనం అడ్డగింత

పీలేరు, మార్చి 20 ప్రభాతవార్తః పీలేరులో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కాన్వాయ్ లోని 5వ వాహనాన్ని అడ్డుకున్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని గాలివీడకు వెళుతున్న నారా భువనేశ్వరి బుధవారం పీలేరులో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆపార్టీ శ్రేణులు దుశ్శాలువలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపికలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె అందరికి అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పీలేరు నుంచి గాలివీడుకు బయలుదేరి కాన్వాయ్‌లో భువనేశ్వరి పీఏ ప్రయాణం చేస్తున్న 5వ వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, తెదేపా శ్రేణుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సుమారు అర్థగంటకు పైగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం చోటుచేసుకుంది. ఈసందర్భంగా పోలీసులు మీడియా వాహనాన్ని సైతం అడ్డుకోవడంతో మీడియా ప్రతినిధులు ఇతర వాహనదారులు తమ అస్సహనాన్ని వ్యక్తం చేవారు. భువనేశ్వరికి స్వాగతం పలికిన వారిలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో పాటు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, కోటపల్లె బాబురెడ్డితిమ్మాపురం రఘునాధరెడ్డి, పసుపులేటి లక్ష్మీకర, పోలిశెట్టి సురేంద్ర, అమర్నాధరెడ్డి, మహేష్‌గుప్తా, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉన్నతమైన విద్యను అందించాలన్న రాజారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి



ప్రొద్దుటూరు, మార్చి 20, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో కూడ ఉన్నతమైన విలువలతో విద్యను అందించాలన్న రాజారెడ్డి ఆశయాన్ని కొనసాగిస్తామని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి తెలిపారు. బుధవారం ప్రొద్దుటూరుమండలం చౌడూరులోని పూజ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వర్గీయ రాజారెడ్డి సంస్మరణ మరియు నూతన యాజమాన్య కమిటి నియామక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూరాజారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్న విద్యాసంస్థలను జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్వాధీనం చేసుకుంటుందన్నారు. గత 25సంవత్సరాల క్రితం స్థానిక వ్యాపారవేత్త బుశెట్టి రామ్మోహన్ ద్వారా రాజారెడ్డితో పరిచయంఏర్పడిందన్నారు. తాను నిర్వహించే రాజా ఫౌండేషన్‌ను సందర్శించాలని రారరన్నారు. ఆయన కోరిక మేరకు రాజారెడ్డి ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సంస్థలను సందర్శించానన్నారు. తర్వాత వాళ్లు ఆయన విద్యాసంస్థలనుస్వాధీనం చేసుకోవాలని అడిగిన మాటను గుర్తు చేశారు. యువకుడివి, ఉత్సాహవంతుడికి నువ్వే కొనసాగించు ఏదన్నఅవసరం అయితే తాను తోడుగా ఉంటానని చెప్పానన్నారు. గత రెండేళ్ల క్రితం అల్లంపల్లిలో కలిసితిరిగి అదేమాట చెప్పారన్నారు. అనంతరం నేను అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు రాజారెడ్డి మరణ దుర్వార్త వినాల్సి వచ్చిందన్నారు. అప్పటి కలెక్టర్ కృష్ణబాబు అభ్యర్థన మేరకు రాజారెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్‌ను తీసుకొనిఉన్నత విద్యను అందించి రాజారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. రాజారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎడ్యుకేషన్ విద్యాసంస్థలను జీయర్ ఎడ్యుకేషన్ సంస్థలకు ఇప్పుడు అనుసంధానం చేశామన్నారు. ట్రస్ట్ కమిటి చైర్మెన్ బుశెట్టి రామ్మోహన్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాసంస్థలను ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యదర్శి గొర్రె శ్రీనివాసులుమాట్లాడుతూ నేటి నుండి ప్రతి దినం విద్యాసంస్థలను పర్యవేక్షిస్తూ, పరిశీలిస్తూ పిల్లలకు ఉన్నత విద్యను స్వామి ఆశీస్సులతో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు బాబు, ప్రిన్సిపల్ జాన్సన్, వైస్‌ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వారపు సంత వేలంలో రూ.17.55లక్షలు
## - డీఎల్‌పీవో పార్వతమ్మ



సుండుపల్లె, మార్చి 20, ప్రభాతవార్త: సుండుపల్లి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి పార్వతమ్మ ఆధ్వర్యంలో ఈవోపీఆర్డీ సురేష్‌బాబు పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులతో కలిసి వారపు సంతకు వేలం పాట నిర్వహించారు. ఇందులో భాగంగా వారపు కూరగాయలతో సంత వేలం పాటను ఏటిగడ్డరాచపల్లికి చెందిన నాగరాజు రూ.17.55లక్షలకు పాడుకోగా పశువుల సంత వేలం పాటను పెద్ద బలిజపల్లెకు చెందిన రెడ్డిచర్ల వెంకటరమణ రూ.7లక్షలకు, పంచాయతీలో రూ.24.55 ఆదాయం, వేలం పాట అనంతరం పంచాయతీ చట్ట ప్రకారం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు, వీఆర్‌వో రవిశంకర్, పంచాయతీ సిబ్బంది ఓబులేసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాదారులకు
## ఉత్తమమైన సేవలందించి మన్ననలను పొందాలి
## - బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన బ్రాంచ్
## ప్రారంభోత్సవంలో బేపారి మహమ్మద్ ఖాన్



రాయచోటి, మార్చి 20, ప్రభాత వార్త :
బ్యాంకు ఖాతాదారులకు ఉత్తమమైన సేవలు అందించి బ్యాంకు ఖాతాదారుల మన్నలను పొందాలని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. పట్టణంలోని మదనపల్లె రోడ్డు మార్గంలో బుధవారం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం జనరల్ సెక్రెటరీ బేపారి జబిబుల్లాఖాన్‌తో కలిసి ముఖ్య అతిథిగఆ హాజరైయ్యారు. హైదరాబాద్ జోన్ 1 ఎన్‌డిఎం గోవిందు ప్రసాద్ వర్మ, ఎజిఎం రీజనల్ హెడ్ తిరుపతి రీజియన్ అమర్నాథ్ రెడ్డితో పాటు రీజనల్ మేనేజర్ రితీష్ కుమార్, డిప్యూటీ జోనల్ హెడ్ హైదరాబాద్ జోన్ కే సూర్యప్రసాద్‌తో కలిసి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం అయిన తర్వాత అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందన్నారు. బ్రాంచ్ హెడ్ వీరబల్లి బ్రాంచ్ మహేష్‌నాయక్, బ్యాంక్ సిబ్బంది బేపారి మహమ్మద్ ఖాన్‌ను ఘనంగా సత్కరించారు.

## ప్రజలకు రంజాన్ మాస శుభాకాంక్షలు
## తెలిపిన టీడీపీ నేత అమీర్‌బాబు

కడప కార్పొరేషన్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలకు రంజాన్ మాసం శుభాకాంక్షలను తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు తెలిపారు. బుధవారం కడప నగరంలోని మస్జీద్ ఏ ఫజల్ మసీదు దగ్గర తెదేపా రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో అమీర్ బాబు పాల్గొని ప్రసంగించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోరెహమాన్, ఇలియాస్, నూర్‌బాషా, మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజేఆర్ కళాశాలలో
## రక్తదాన శిబిరం



పీలేరు, మార్చి 20 ప్రభాతవార్తః
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీలేరు బ్రాంచి, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఎంజేఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం ,టీనేజ్అమ్మాయిలకిరక్తహీనతగురించి రుతుస్రావం, శానిటరీనాప్కిన్స్ పైఅవగాహనకల్పించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐఎంఏ పీలేరు బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,సెక్రటరీడాక్టర్‌పవన్‌కుమార్, కోశాధికారి డాక్ట్ ఈశ్వర సురేంద్ర, సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ మమతాగుప్తా, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నాగవేణి, డాక్టర్ శ్వేత, ఏరియా ల్యాబ్ టెక్నీషియన్స్ మునాఫ్, హెల్త్ కౌన్సిలర్ రాజేశ్వరి, పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని
## అతిక్రమిస్తే కఠిన చర్యలు
## - జేసీ గణేష్‌కుమార్



కమలాపురం, మార్చి 20, ప్రభాతవార్త: బుధవారం తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక తహసీల్దారు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కమలాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కడప జేసీ గణేష్‌కుమార్ హాజరై ప్రసంగించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు ఎవరైనా నియమ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ప్రచారం చేసుకోవాలంటే ప్రభుత్వం అధికారుల అనుమతి కచ్చితంగా తీసుకోవాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వాటిని తమ దృష్టికి తెస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జాయింట్ కలెక్టర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లు ఆహ్వానిస్తున్న ఎస్పీ

కడప క్రైం, మార్చి 20, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, పోలీసు వెల్ఫేర్ కల్పతరు స్టోర్స్ జిల్లా పోలీసు కార్యాలయం కడప కోసం కావాల్సిన కిరాణా వస్తువులు, సౌందర్య సాధనాలు మరియు విద్యుత్తు పరికరాల, ఎలక్ట్రానిక్ వస్తువులు ఏప్రిల్ 1 2024 నుంచి మార్చి 31, 2025 క్రెడిట్ బేసిస్‌పై సరఫరా చేసేందుకు సీల్డ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఏజెన్సీ వారు, డీలర్లు ఈనెల 20 నుంచి 22 వరకు సాయంత్రం 5 గంటల లోపు పెన్నార్ కాన్ఫరెన్స్ హాలు నందు సీల్డ్ టెండరు బాక్స్‌లో వేయాలని తెలిపారు.

Form No.3
[See Regulation-15(1)(n)]
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2) 1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001**
**Case No. OA/902/2023**
Summons under Sub-Section (4) of Section 19 of the Act, rend with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
PUNJAB NATIONAL BANK Cuddapa Branch, Presently parked at Circle SASTRA Centre. 27-33-40, 1st Floor,Gudavalli Vari Street, Besant Road Cross, Governerpet. Vijayawada-520002 Rep. By its Chief Manager B Anil Kumar ....APPLICANT
AND
M/s India Tyres Technos AND ANOTHER ....DEFENDANTS
Summons/Substituted Service by way of paper publication for showing cause as to why the relief prayed for should not be granted
To:
1. M/s India Tyres Technos, Rep. by its Prop. Mrs. T.Anitha, D No: 38/190/1/2, Ramanjaneya Puram, Madras Road, Cuddapa, A.P-516002 PAN NO: AUZPT0638A
2. Smt. Tanguturu Anitha W/o T.Bhaskar Reddy 4-344. Madras Road, Kuchivaripalle. Rajampet, Cuddapa, A.P-516126
And also address at Akepadu Village, Majara, Naramrajupalle, Pedduru, Rajampet, Cuddapa, A.P.-516150 ....Defendants
WHEREAS, OA/902/2023 was listed before Hon'ble Presiding Officer on 21.02.2024
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4)of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.50,99,295/-** application along with copies of documents etc. annexed). In accordance with sub-Section(4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, ending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on **10.04.2024 at 10:30A.M.**failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date: 22.02.2024
**Signature of the officer**
**Authorized to issue summons. Hyderabad**

# ఈ ఏడాది రైతులకు నిరాశ మిగిల్చిన మామిడి

**- 25 శాతమే పూతలు- మందుల పిచికారితో అధికంగా ఖర్చు**

**- కన్నీరు పెడుతున్న రైతన్న**





ఉద్యానశాఖాధికారిని ఆసియా

చిట్వేలి, మార్చి 20, ప్రభాతవార్త: రైల్వేకోడూరు నియోజకవర్గం పండ్లలో రాజైన మామిడికి పెట్టింది పేరు. 19వేల ఎకరాల మామిడి సాగు రైల్వేకోడూరు నియోజకవర్గానికి సొంతం. బేనీషా, తోతాపురి, నీలిషా, బంగిన పల్లి, మల్గొవా, రూమేనా,నీలం తదితర నోరూరించే రకాలతో రైల్వేకోడూరు నుంచి మన దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి అవుతాయడనంలో నూటికి నూరుపాళ్ల నిజం. నాలుగు నెలల వ్యవధితో పాటు వేలాది మంది కూలీలకు ఉపాధి, కోట్లాది రూపాయల వ్యాపారం ప్రతి ఏడాది రైల్వేకోడూరుకు సొంతం. సంవత్సరం అంతా పొలం దున్నకంతో మొదలు విడతల వారీగా పలు రసాయన మందులు పిచికారి చేసి ఎకరాకు సుమారు రూ.30వేలు వెచ్చించి ఫలితం కోసం ఎదురుచూడడం రైతులకు అలవాటుగా మారింది. కాగా ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడం, వాతావరణం ప్రతికూల పరిస్థితులు ఉండడంతో అరకొర వచ్చిన పూత పిందే దశకు రాకుండానే నల్లగా కమిలి పోయింది. మరో మారు పిచికారి చేస్తే ఫలితం రాకపోతుందన్న ఆశతో రైతులు రసాయనాలకు మరింత ఖర్చు చేస్తున్నారు. ఈ ఖర్చు ప్రతి ఏటా పెరుగుతూనే ఉంది. రసాయనాలకు తట్టుకున్న పురుగు తన ఉద్పతిని పెంచుకుంటూ రైతులకు సవాలుగా నిలుస్తుంది. దీనికి తోడు బంగారు ఈగ పుణ్యమా అంటూ ప్రతి పండ్ల తోటలో మేడిపండు చూడ మేలిమై ఉండు పొట్ట విప్పి చూడ పురుగులుండు అన్న చందంగా నిలుస్తున్నాయి. అందరికి అన్నం పెట్టే రైతన్న ఈ సవాళ్లను ఎదుర్కొంటూ చేసేది ఏమీ లేక కంటతడి పెడుతున్నాడు.

**తినడానికి కూడా కాయలు కరువు**

గతంలో ఎప్పుడూ లేని పరిస్థితి ప్రస్తుతం ఎదురైందని ఖర్చు తప్ప ఫలితం లేదని తినడానికి కూడా మామిడి కాయలు లేని పరిస్థితి దాపురించిందని ఇలాగే కొనసాగితే ఎన్నో ఏళ్లుగా పెంచుకున్న మామిడి తోటలు తొలగించి ప్రత్యామ్నాయం వైపు చూసే పరిస్థితి ఉంటుందేమోనని మండల పరిధిలోని సుమారు 4వేల ఎకరాల మామిడి తోటను సాగు చేసిన వేలాది మంది రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం సత్వరమే పరిహారంతో పాటు ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నారు.

ఉద్యానవన అధికారిని ఆసియాను వివరణ కోరగా వాతావరణ ప్రతికూలతతో గత మూడు సంవత్సరాలుగా మామిడి దిగుబడి క్రమేనా తగ్గుతూ ఉందన్నారు. ఈ ఏడాది 30 శాతం మేరకే మామిడి పూతలు నిలిచాయన్నారు. ఏప్రిల్, మే రెండు నెలల్లో పురుగు ఉధృతి పెరుగుతుందని, రైతులు కానుగ నూనె, వేపనూనెలను విరివిగా వాడాలన్నారు. రసాయన పురుగు మందుల వాడకం క్రమేనా తగ్గించాలన్నారు. గాలి, వెలుతురు ప్రసరించేటట్లు మధ్యస్థ చెట్టు కొమ్మలను కత్తిరించడం, నీటి తుడలతో సరైన యాజమాన్య పద్ధతులను పాటించడం మందుల పిచికారీలో అధికారుల సలహాలు పొందడం ఎంతైనా అవసరమని తద్వారా అనవసర ఖర్చులను తగ్గించుకోవచ్చని ఉద్యానశాఖాధికారిని ఆసియా తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం - తులసిరెడ్డి



వేంపల్లె, మార్చి 20, ప్రభాతవార్త : నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏపీకి తీరని ద్రోహం, మోసం, అన్యాయం చేసిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. బుధవారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ఏపీకి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా అమలు చేయలేదన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 46, ఉప సెక్షన్ 3 ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీలు ప్లాంటు ఏర్పాటు, దుగ్గరాజపట్నంలో ఓడరేవు నిర్మాణం కాలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకమైందన్నారు. ఈ విధంగా రాష్ట్రానికి బీజేపీ తీరని ద్రోహం చేసిందని, అటువంటి పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు పాకులాడడం సిగ్గుచేటన్నారు. వైకాపా, టీడీపీ, జనసేనలకు ఓటు వేస్తే బీజేపీకి ఓట్లు వేసినట్లే అని తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి కోరారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న గంగాధర్, సాయికిశోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె, మార్చి 20, ప్రభాతవార్త: కొర్లకుంట పంచాయతీలోని చల్లంపాలెం గ్రామంలో వార్డు సభ్యులు సుబ్బలక్షుమ్మ, రాజు కుమార్తె సాయి కీర్తి, దక్షిరాజు లక్ష్మణ రాజు, పద్మ కుమారుడు కిశోర్‌రాజుల నిశ్చితార్థ కార్యక్రమానికి ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు గంగాధర్ నెల్లూరు ఎన్నికల పరిశీలకులు వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చలపతి రాజు, లక్ష్మణ రాజు, నరస రాజు, నందకుమార్ రాజు, రవిరాజు, మారే సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



కమలాపురం, మార్చి 20, ప్రభాతవార్త:

ఎర్రగుడిపాడు గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలోకి బుధవారం పలువురు చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పార్టీ కండు వా వేసి ఆహ్వానించారు. మహేశ్వరరెడ్డి, పాండురంగారెడ్డి, రామాంజనేయరెడ్డి, రామిరెడ్డి, ఓబులరెడ్డి, అక్కమ్మ గారి సుబ్బారెడ్డి, ఏనుగు చెన్నకృష్ణారెడ్డి, వివేకానందరెడ్డి, శివారెడ్డి, వెంకట సుబ్బయ్య, మాచనూరు కేశవ, చిన్న పరదేసి జయచంద్రుడుతో పాటు పలుకుటుంబాలు తెదేపాలో చేరాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉందని తెలియదా? లేక నిర్లక్ష్యమా




కమలాపురం, మార్చి 20, ప్రభాతవార్త: కమలాపురం మండల పరిధిలోని చదిపిరాళ్ల గ్రామంలో సచివాలయం ముందు జెండాకు వేసిన వైసీపీ రంగులు అలాగే దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా కమలాపురం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, విద్యాశాఖామంత్రి బొత్స ఫొటోలతో గోడకు కరపత్రాలు అలాగే ఉండడం విశేషం. మరి ఇలా వివరించడం అధికారులకు ఎన్నికల కోడ్ ఉందని తెలియదా లేక ఏమవుతుందిలే అని నిర్లక్ష్యమా అని పలువురు చర్చించుకుంటున్నారు.

# పేదలకు మెరుగైన వైద్యసేవలందించాలి

**: బంగారు శీనయ్య హాస్పిటల్ ప్రారంభించిన ఎంపీ**





బద్వేలు అర్బన్ , మార్చి20 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైసీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి లు అన్నారు.బుధవారం పట్టణంలోని పోరుమామిళ్ల బైపాస్‌రోడ్డులో హాస్పిటల్‌ను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలోని ప్రజలకు బంగారు శీనయ్య హాస్పిటల్ ద్వారా మెరుగైన వైద్యసేవలందించేలా కృషిచేయాలన్నారు. నగరాలకు ధీటుగా బద్వేలు పట్టణంలో అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమని డాక్టర్ గానుగపెంట రాహుల్‌ను వారు అభినందించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు నాయకులను , శీనయ్య కుటుంబ సభ్యులు ఆహ్వానం పలుకుతూ వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, కుడా ఛైర్మన్ గురుమోహన్, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, స్టేట డైరెక్టర్లు సుందరరామిరెడ్డి, చెవుల వెంకటేశ్వర్లు, అల్లా బకాష్, కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ నాగం సుబ్బారెడ్డి, డాక్టర్ మునెయ్య, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు ,పాపిశెట్టి వీరాంజనేయులు (అంజి), బోడపాడు రామసుబ్బారెడ్డి, అనిల్ కుమార్‌రాజు, బిజ్జం రమణ, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, బాలమునిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలలో విద్యార్థులు ప్రతిభ



కే.ఎస్.ఆర్.ఎం మేనేజ్మెంట్ స్టడీస్, కే.ఎల్.ఏం మహిళా కళాశాలలో ఎం.బి.ఎ చివరి సంవత్సరం చదువుతూ 2024 లో ఉత్తీర్ణులు అయ్యే విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జి.నాగమణి గారు తెలిపారు. ప్రముఖ బహుళ జాతీయ సంస్థ అయిన డేమియం రీసెర్చ్ (పూణే) కంపెనీ వారు మంగళవారం (19.03.2024) వ తేదీన నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికలలో 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. ఎంపికైన అయిన వారికి ట్రైనింగ్ కాలవ్యవధిలో ఏడాదికి ?2.52 %ఠ్రూూ% వేతనం వుంటుందని తెలుపుతూ ఎం.బి.ఎ ఉత్తీర్ణులైన వారు కంపెనీలో రిపోర్ట్ చేయాలని తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ట్రీసరరీ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ , వైస్ ఛైర్మెన్ శ్రీ కందుల మదన్ మోహన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి. ప్రేమ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నాగమణి ,కే.ఎల్.ఏం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి.రత్నమ్మ ,కళాశాల సీనియర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీ. అర్.నాగరాజు ,హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి లీనా రాస్తాపూర్ , ట్రైనింగ్ ఆండ్ ప్లేస్మెంట్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



బద్వేలు అర్బన్ , మార్చి20 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మీపాళెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఈవో శివయ్య, ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మెంటా అశోక్‌కుమార్‌తో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో పలువురుభక్తులు స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు వెండి కిరీటం బహుకరించిన మజ్జారి సుబ్బరాయుడు, సతీమణి లక్షుమ్మ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మహిళ కడుపులోంచి ఆరు కిలోల కణితి తొలగింపు

రాజంపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

రాజంపేట మండలానికి చెందిన మల్లేశ్వరి అనే మహిళ గర్భసంచి నుంచి ఆరు కిలోల కణితి ని తొలగించామని డాక్టరు శ్రీ కృష్ణ మాలేపాటి తెలిపారు. పట్టణం లోని డాక్టర్ కృష్ణాస్ లైఫ్ ఆసుపత్రి లో డాక్టరు శ్రీ కృష్ణ ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట లో ఇలాంటి శస్త్రచికిత్స జరగడం ఇదే మొదటిసారి అన్నారు. పది సంవత్సరాల నుండి ఆ మహిళ కడుపు నొప్పితో బాధపడుతూ పలు ఆసుపత్రులు తిరిగిందని, ఎక్కడా నయం కాకపోవటంతో తమ ఆసుపత్రికి వచ్చిందని తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా గర్భ సంచిలో గడ్డ ఉందని గుర్తించి, రెండు గంటల పాటు శ్రమించి విజయవంతంగా కణితిని తొలగించామని పేర్కొన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉందని తెలిపారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బ్రహ్మారెడ్డి

బద్వేలు అర్బన్ , మార్చి 20 ప్రభాతవార్త : 2024-25 సంవత్సరానికి గాను జరిగిన బద్వేలు న్యాయవాదుల సంఘం ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా దేవిరెడ్డి బ్రహ్మారెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా క్రిష్ణ, జనరల్ సెక్రటరీగా ఆర్.ఆర్.వర్మ, జాయింట్ సెక్రటరీగా నూతి శ్రీనివాసులు , ట్రెజరర్‌గా రమణారెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా డిజే.ప్రభాకం , స్పోర్ట్స్ అండ్ కల్చరర్ సెక్రటరీగా సురేష్‌బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ్‌కుమార్, పత్తి నాగేంద్ర ప్రసాద్,చంద్రశేఖర్ రెడ్డి, రూపరాజు ఉమామహేశ్వరరావు, టి.విజయభాస్కర్‌రెడ్డి, శవకుమార్, ఎస్కే యేజాస్ బాష, లేడి రెప్రజెంటేటివ్‌గా మనిషా సాయి, టి.సాయి వినీలా, వి.సాయి తపస్వీలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మురళిక్రిష్ణ, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్. ప్రసాద్ తెలిపారు. నూతన బార్ అసోసియేషన్ కమిటి సభ్యులకు పలువురు న్యాయవాదులతో పాటు పట్టణంలోని పలువురు నాయకులు, వ్యాపారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన దేవిరెడ్డి బ్రహ్మారెడ్డి, జనరల్ సెక్రటరీతో ఆర్.ఆర్.వర్మతో పాటు పలువురు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృషిచేస్తామని బార్ అసోసియేషన్ నూతన కమిటిగా ఎన్నుకోవడం సంతోషకరమని వారు పలువురికి ధన్యవాదాలు తెలిపారు.

    

# మీరుగాని విజిలేస్తే...మడతెట్టేస్తారు !

**- అందుబాటులో " సి విజిల్ ' యాప్**

**ఇలా 100 నిమిషాల్లో ఫిర్యాదును పరిష్కరిస్తారు**

తదితర వివరాలను నమోదు చేయాలి. సదరు ఉల్లంఘనను క్లుప్తంగా వివరించాలి. ఇది ఎన్నికల సంఘానికి చేరుతుంది.

**5 నిమిషాల్లో రంగంలోకి అధికారులు....**

యాప్‌లో వివరాలు పొందుపరిచగానే జిల్లా ఎన్నికల అధికారి 5 నిమిషాల్లో దానిని పీల్డ్ యానిట్‌కు పంపిస్తారు. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. విచారించి 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేధిస్తారు. ఆయన దానిపై 50 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. ఇలా 100 నిమిషాల్లో సి విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారు. మీరు చేసిన ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెలుసుబాటు ఉంది.

అడ్డుకట్ట వేయండి....తాయిలాలు పంచి, అక్రమాలకు పాల్పడి అధికార పీఠం ఎక్కాలనుకునే అరాచక రాజకీయ పార్టీలకు ఈ యాప్ ద్వారా చరమగీతం పాడొచ్చు. ఈ రోజే యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘన కనిపిస్తే ఫిర్యాదు చేయండి. అక్రమాలకు అడ్డుకట్ట వేయండి మీ పిల్లలు, రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి.

**పాస్ పోర్ట్ పోయినది**

తోట శివ తండ్రి తోట నాగేశ్వర డి/నెం ,2/23, యనమలవాళ్ళ పల్లి (విలేజ్), అనంతపురం ((గ్రామం),ఈడిగపల్లి,లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లా, బస్టాండ్ సమీపం నందు పాస్ పోర్ట్ పోయినది దొరికినచో ఈ కింది నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరు.

సెల్ నెంబర్ :: 9390889250